ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం। 11 । జూలై। 2025 పేజీలు 5

కలెక్టర్ .. బాలసదన్ సందర్శన

5





గడిచిన ఆరునెలలుగా సామాజిక దూరం

జక్రాన్‌పల్లి దళిత మహిళ కుటుంబం ఒంటరిగా జీవించాలని గ్రామ కమిటీ పేరిట .. ఒత్తిడి

ఎట్టకేలకు స్పందించిన అధికారులు

దళిత నాయకులు గ్రామ సందర్శన

బాధితుల సమస్య తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు

# సామాజిక బహిష్కరణ

నిజామాబాద్, ప్రజా జ్యోతి, జూలై 10 నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి గ్రామ దళిత మహిళ శ్రావంతి కుటుంబానికి గడిచిన ఆరు నెలలుగా ఎదురవుతున్న సామాజిక బహిష్కరణ అంశంపై చివరకు అధికారులు స్పందించారు. గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో ఈ కుటుంబాన్ని గ్రామస్తులు సామాజికంగా దూరం పెట్టి, ఒంటరిగా జీవించాల్సిందిగా ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో దళిత నాయకులు బంగారు సాయిలు, రవి, నాయకులు షేక్ హుస్సేన్, డా. సజ్జద్‌లు గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి సమస్యలను తెలుసుకుని స్థానిక పోలీసులకు వివరించారు. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ మిషన్ చైర్మన్‌కు కూడా ఈ విషయం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

-ప్రస్తుతం జిల్లాలో న్యాయ సేవల ప్రాధికార సంస్థ ద్వారా పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, గ్రామ అభివృద్ధి కమిటీలు చట్ట విరుద్ధంగా ప్రవర్తించరాదని ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నారు. దీనివల్ల శ్రావంతి లాంటి బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందనే ఆశలు చిగురిస్తున్నాయి.

## కేసులు నమోదు చేస్తాం ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి

గురువారం నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి స్వయంగా గ్రామానికి చేరుకుని, బాధిత కుటుంబాన్ని కలుసుకుని వారితో మాట్లాడారు. గ్రామస్థులతో విచారణ జరిపిన ఆయన, బాధిత మహిళకు న్యాయం చేస్తామంటూ, ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## నాయకుల హామీతో ధైర్యం వచ్చింది.. బాధిత కుటుంబీకులు

అధికారుల చొరవతో బాధిత కుటుంబం ఊపిరి పీల్చుకుంటున్నది. “ఇంతకాలం ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదురయ్యాయి. ఇప్పుడు పోలీసు అధికారుల, నాయకుల హామీతో కొంత ధైర్యం వచ్చింది” అని శ్రావంతి కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు సన్మానం



**కమ్మర్ పల్లి. జులై 10,ప్రజా జ్యోతి** కమ్మర్పల్లి మండలంలోని చౌటుపల్లి పాఠశాల నలుగురు విద్యార్థులు మరియు బషీరాబాద్ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసరలో సీటు సంపాదించినందుకు లయన్స్ క్లబ్ తరపున అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సున్న%శీ% మోహన్ నోముల నరేందర్ కార్యదర్శి నలిమెల గంగాధర్ కోశాధికారి తెడ్డు రమేష్ బద్దం రాజశేఖర్ లింగారెడ్డి అనిల్ లింగారెడ్డి మరియు చౌటుపల్లి బషీరాబాద్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనక గంగాధర్ ఆంధ్రయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మహిళ సంబరాలు



**కమ్మర్ పల్లి జులై 10,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామంలో గురువారం ఇందిర మహిళా శక్తి సంబరలు నిర్వహించిన ట్లు ఐకేపీ సీసీ. నవీన్ తెలిపారు. భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు.నరసయ్య , జి.పి సెక్రెటరీ కే.సంధ్య, విలేజ్ మహిళ పోలీస్ ఆఫీసర్ చైతన్య, %ఎూ% ప్రతినిధులు బట్టు.బాలహంస, మామిడి ఆమని, కంపదండి మాధవి, రావుట్ల లత, ఆచ్చ గంగాజల,%ఎూూ% సుభాష్, ఆశావర్కర్లు శారద, పద్మ, అంగన్వాడీ టీచర్ భూలక్ష్మీ అన్నీ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## నుడా చైర్మన్ కేశ వేణు సన్మానం



**నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతి** నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల నూతన సంఘం నిజామాబాదు డిస్ట్రిబ్ పీడీస్ %ఱ% పెట్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ బొబ్బిలి నర్సయ్యా అధ్యక్షులు నాంచారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్ప గుచ్చంతో సత్కరించి సంఘం డైరీ ని అందించడం జరిగింది ఛైర్మెన్ సందేశం నుడా చైర్మన్ కేశవేణు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలను మునుపెన్నడూ లేని విధంగా ప్రోత్సహిస్తుంది భారతదేశంలో నిర్వహించే ఒలంపిక్స్ క్రీడలను మన రాష్ట్రంలో కూడా ఒలంపిక్స్ గేమ్స్ నిర్వహించాలని ప్రతిపాదన చేయడం జరిగింది ముఖ్యమంత్రి స్వతః క్రీడాకారులు అవడం వల్ల గ్రామీణ స్థాయిలో కూడా క్రీడలను ఎంకరేజ్ చేయడానికి కోసం మునుపేన్నడు లేనివిధంగా ప్రతి ఉన్నత పాఠశాలకు పీడీ పోస్ట్ అప్గ్రేడ్ చేసి 25 వేల రూపాయల స్పోర్ట్స్ గ్రాండ్ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు భవిష్యత్తులో మన నిజామాబాద్ జిల్లాలో నిర్వహించే ఏ కార్యక్రమానికైనా తన సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు అధ్యక్ష సందేశం నాంచారి శ్రీనివాస్ రాష్ట్రం లోని పెట్స్ యొక్క చిరకాల కోరిక నెరవేర్చి మా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత గా ఉంటామని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో అహర్నిశలు పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రంగు కృష్ణంరాజు ట్రెజరర్ గణేష్ నిజాంబాద్ ప్రైవేట్ పి ఇ టీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ పేట్ %ఱ% పి డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేంద్రచారి పాల్గొన్నారు

# ఘనంగా వన మహోత్సవం



**కమ్మర్ పల్లి. జులై 10,ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కమ్మర్ పల్లి లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో గౌ.చైర్మన్ పాలెపు నర్సయ్య పాలక వర్గ సభ్యులతో మరియు స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా నాటిన తర్వాత వాటి సంరక్షణ బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తమ వంతుగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న , డైరెక్టర్లు అబ్దుల్ నవీద్ , మహిపాల్,కార్యదర్శి మెర్సి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి, నాయకులు బుచ్చి మల్లయ్య, సల్లూరీ గంగాధర్, సింగిరెడ్డి శేఖర్, పూజారి శేఖర్, శివసారం గణేష్,ప్రదీప్, రంజిత్, జగదీష్, ప్రతాప్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా కమలాకర్ బాధ్యతల స్వీకరణ



**రెంజల్, జులై 10(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల నూతన ఎంపీడీవోగ వారణాసి కమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వారణాసి కమలాకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అధికారుల సహకారంతో ముందుకెళ్లి మండలం అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రఫీ అహ్మద్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుక్కల, దోమల బెడదను నివారించండి

**భాజపా పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్**



**బోధన్ జూలై 10 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆయా కాలనీలలో కుక్కలు, దోమల బెడద ఎక్కువైందని వాటితో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని భాజపా పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్ అన్నారు. గురువారం బోధన్ మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు తీసుకున్న జాదవ్ కృష్ణను బోధన్ భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం బోధన్ పట్టణంలో లో కుక్కల బెడద, దోమల నివారణ గురించి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద మరియు దోమల బెడద రోజురోజుకు పెరిగిపోతుందని దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ప్రధానంగా పాన్ గల్లీ, సరస్వతి నగర్ , తట్టికోట్, షర్బతీ కెనాల్ , బసవతారక నగర్, రాకాసి పేట్, గోశాల ఏరియాల్లో అధిక సంఖ్యలో కుక్కలు రోడ్లపై తిరుగుతూ ప్రజలు, చిన్నారులకు భయాందోళనలకు గురి చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్ (చిన్న), మాజీ కౌన్సిలర్ గొడుగు ధర్మపురి, బిజెపి బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపురం అరవింద్, సీనియర్ నాయకులు కందికట్ల వాసు, గుంత గంగాధర్, బిజెవైయం బోధన్ పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతం గౌడ్, రవీందర్, భూమయ్య,రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ సి సెంటర్ ఆకస్మిక తనిఖీ




**రెంజల్, జులై 10(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని తాడ్ బిలోలిలో గల సి ఎస్ సి సెంటర్ ను గురువారం రెంజల్ మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుల ప్రక్రియను మీసేవ సెంటర్ ద్వారా, సి ఎస్ సి సెంటర్ ద్వారా నమోదు చేసి రసీదుకు 45 రూపాయలు రుసుము చెల్లించవలసి ఉండగా మీసేవ సెంటర్, సి ఎస్ సి సెంటర్ల నిర్వాహకులు లబ్ధిదారుల దగ్గర నుండి అధిక మొత్తం లో డబ్బులు వసూల్ చేస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.

## మహిళ శక్తి కళ జాతర



కమ్మర్ పల్లి జులై 10,ప్రజా జ్యోతి. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా గురువారం కోణాపూర్ లో సాంస్కృతిక సారథి కలాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కలాజాత ఆహుతులను అలరించింది. కల్చరల్ కోఆర్డినేటర్ అస్త గంగాధర్ ఆధ్వర్యంలో కళాకారులు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పతాకాలపై వివిధ రకాల పాటల రూపంలో కళా ప్రదర్శన నిర్వహించారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి



**బోధన్ జూలై 10.(ప్రజాజ్యోతి).** వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతుగా ఐదు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి అన్నారు. ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకెంతో దోహదపడతాయని ఆయన అన్నారు. నర్సరీ కేంద్రంలో వివిధ రకాలవిత్తనాలు నాటి అవిపెరిగి పెద్దవి కావడంతో అట్టి మొక్కలను గురువారం స్థానికులకు పంపిణీ చేశామన్నారు. రకరకాల పూల మొక్కలతోపాటు నిమ్మ,ఉసిరి,దానిమ్మ జామ ఆయ రకాల పండ్ల, పూల మొక్కలను పంపిణీ చేశామన్నారు. మొక్కలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి ఐదు మొక్కల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వనమహోత్సవ (హారితహారం), కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో అలాగే రోడ్లకు ఇరువైపులా ఉపాధి హామీ పనుల కింద మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బండ మనోహర్, కారోబార్ పద్మావతి, తాజా మాజి ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్,చేపూరి శంకరగౌడ్, గుమ్ముల సాయిలు, మహిళలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**బోధన్ జూలై 10 (ప్రజాజ్యోతి).** గురు పౌర్ణమి పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులకు క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎడపల్లి గ్రామానికి చెందిన విజయేందర్ మండలంలోని ఎంఎస్సీ ఫారం లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. విశ్రాంత ప్రధాన చార్యులు శివాజీని కూడా క్లబ్ ప్రతినిధులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఏడపల్లి అధ్యక్షులు పుష్పలత, ప్రధాన కార్యదర్శి మెర్సి, క్లబ్ ప్రతినిధులు కదం ప్రకాష్ రావు, బంజశంకర్, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

బోధన్ క్రైం... జూలై 10 (ప్రజాజ్యోతి) ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధతో మనస్థాపానికి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికులు ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి గ్రామానికి చెందిన జడల భూమయ్య (55), అనే వ్యక్తికి కూతురు, కొడుకు ఉన్నారు. వారి వివాహాలకోసం చేసిన అప్పులు అధికంగా కావడంతో పాటు ఇంటి ఆర్థిక పరిస్థితులు బాగా లేక మనస్థాపానికి గురై గురువారం ఎడపల్లి లోని పులి చెరువు పక్కనే ఉన్న వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. మృతుని భార్య జడల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు.





## ఆయిల్ పామ్ దిగుబడి షురూ

ఏర్గట్ల : జులై 10: (ప్రజా జ్యోతి) మండలంలో 2022–23 నాటుకున్న ఆయిల్ పామ్ తోటలో గెలల కోత మొదలయింది. మండల కేంద్రంలో ఏలేటి సత్యం రెడ్డి నాటుకున్న ఆయిల్ ఫామ్ ఆరు ఎకరాల తోటలో గురువారం మొదటి సారి ఆయిల్ పామ్ గెలల కోత ఉద్యాన శాఖ మరియు ప్రియూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రారంబించారు. ఆరు ఎకరాల తోటలో కేవలం పూర్తిగా పక్వానికి వచ్చిన గెలలు మాత్రమే కోయడం ద్వారానే దాదాపు 1 టన్ను దిగుబడి వచ్చింది. ప్రస్తుతం టన్ను ధర 18000 /– రూపాయలు ఉంది. అని బాల్కొండ డివిజన్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియా నీకు కంపెనీ ప్రతినిధి ప్రేమ్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గురువుకు సన్మానం

**రెంజల్, జులై 10(ప్రజాజ్యోతి):** భారతదేశంలో గురు శిష్యులు అనుబంధం ఎంతో గొప్పది తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల పైన గురువు యొక్క ప్రభావం చాలా గొప్పగా ఉంటుందని గురు పౌర్ణమి సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ బీనోల విద్యార్థిని శారద తనకు విద్యా నేర్పిన తన గురువు నాంచారి శ్రీనివాస్ను %జు% శంకర్ ఆధ్వర్యంలో ప్రస్తుతం తను ఎస్ ఏ గా పని చేస్తున్న జడ్పిహెచ్ఎస్ నీల పాఠశాల ఆవరణ నందు సన్మానించి గురువు పైన తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ పీడీలు అబ్బాపూర్ రవి స్థానిక పాఠశాల పిడి సాయిబాబా పిడి అబ్బయ్య కుమార్,ప్రవీణ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



## సిడిసి ఛైర్మన్ కుటుంబానికి పరామర్శ

**రామారెడ్డి జూలై 10 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలం గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ ఇర్షాదుద్దీన్ సోదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఉమ్మడి సదాశివ నగర్ మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గాంధారి బిఆర్ఎస్ అధ్యక్షుడు శివాజీ, రాములు పరమర్శించారు. సంఘటనకు వివరాలు తెలుసుకొని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. వీరి వెంట అడ్లూరు ఎల్లారెడ్డి సింగల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు సంకరి రాజలింగం మండల బీసీ నాయకుడు కాలాలి సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహొత్సవంలో నాటిన మొక్కలను సంరక్షించాలి



**ఎల్లారెడ్డి జూలై -10( ప్రజా జ్యోతి)** వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతీ మొక్కను పసిపిల్లాడిలా కాపాడుకోవాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించేందుకు దృష్టి సారించాలని ఎల్లారెడ్డి ఇంచార్జి ఎఫ్ఆర్ఓ చరణ్ తేజ్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని జీవదాన్ హైస్కూల్లో స్థలంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లను పెంచడం ద్వారా పుష్కలంగా ప్రాణ వాయువు లభించడంతో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతీ ఒక్కరు పుట్టిన రోజు, పెళ్లి రోజు, పండుగ రోజులలో ఇళ్ల వద్ద, పంట పొలాల్లో మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆయన సూచించారు. అధికారులతో కలిసి వారం వారం మొక్కల సంరక్షణపై సమావేశం నిర్వహించి మొక్కల పెంపకానికి కావలసిన తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతిని మనం కాపాడితే అది మన భవిష్యత్ తరాలను కాపాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యుటీ రేంజ్ అధికారి శ్రీను నాయక్, ఎంపీడివో ప్రకాష్,ఎంఈఓ రాజులు, పాఠశాల ప్రిన్సిపాల్ బాబు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**నాగిరెడ్డిపేట్,జులై10(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో తెలంగాణ సంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాజాత బృందంచే గురువారం కార్యక్రమం నిర్వహించినట్లు ఏపీఎం జగదీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళలు అందిస్తున్న పథకాల గురించి కళాకారులు పాటల రూపంలో మహిళలకు వివరించారని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలు,ప్రమాద భీమా,సోలార్,పెట్రోలుబంకులు,ఉచిత బస్సు ప్రయాణం,లోన్ భీమా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు మహేందర్ రెడ్డి,విఠల్ రెడ్డి,నాగరాజు, రాము,లతా, కాశీరాం, సవిత,సీసీ దత్తు, వీవోఏ రాజు,హేమలత,వివిధ మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## ఆలయంలో పూజలు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 10.**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో గురుపౌర్ణమి సందర్భంగా సతీ సమేతంగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండలం నెమ్లి సాయిబాబా ఆలయం,కల్కి చెరువు వద్ద సాయిబాబా ఆలయం, బాన్సువాడ పట్టణంలోని జ్ఞానసరస్వతి దేవి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పుష్ప దంపతులు జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం గురువులు,శారద ఉపాసకులు మంగళ గిరి నరసింహ మూర్తి ( చేర్యాల స్వామీజీ ) ఆశీర్వాదం తీసుకున్న పోచారం పాల్గొన్నబాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు.

## పోక్సో చట్టంపై అవగాహన

**నాగిరెడ్డిపేట్,జులై10(ప్రజాజ్యోతి):** ల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా భరోసా టీ%శీ% సారథ్యంలో జిల్లా పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూరులో పోక్సో చట్టం,సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలు,పాఠశాలకు రాకపోకలు సాగించేటప్పుడు లేదా ఇతర ప్రాంతాల్లో బాలికలు పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా,వేధింపులకు గురి చేసినా,తాకరాని చోట తాకినా అటువంటి వారిపై పోక్సో కేసు నమోదు చేస్తే శిక్షలు కఠినంగా వుంటాయనిబ్యాడ్ టచ్, గుడ్ టచ్ పట్ల బాలికలకు అవగాహన కల్పించారు.ఎవరైనా ఇబ్బందికి గురిచేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 8712686094 భరోసా ఇంచార్జి కవిత సూచించారు.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అపరిచిత వ్యక్తులకు ఓటీపీ కానీ లింక్ లను కానీ తెలియజేయవద్దని సూచించారు ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయాలని ఎస్సై భార్గవ్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి. శేషారావులు పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డీ ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బోగ్ బండార్

**నాగిరెడ్డిపేట్,జులై10(ప్రజాజ్యోతి):** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఎల్లారెడ్డి మండలంలోని బంజారా కమ్యూనిటీ హాల్ లో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో బోగ్ బండార్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్, జగదాంబ యాడి,రామారావు మహారాజ్ లకు పూజలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సేవలాల్ మహరాజ్ మార్గం, జీవితం బంజారాలకు మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాసంఘం మండల అధ్యక్షులు దేవసోత్ రమేష్, ఉపాధ్యక్షులు ఆంగోత్ శంకర్,మెగావత్ బాబు,రమావత్ వసురం, ప్రధాన కార్యదర్శి,ధనావత్ విఠల్,పలు తండాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోగా పార్థసింహారెడ్డి బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డి జూలై -10(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఆర్డీఓగా పార్థసింహారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కామారెడ్డి ఆర్డీవో ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తుండడంతో ఎల్లారెడ్డి ఆర్డీవోగా నారాయణపేట నుంచి పార్థసింహారెడ్డి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవిన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.



## బస్వాపూర్ లో ఒకరు ఆత్మహత్య



**ప్రజా జ్యోతి జూలై ( 10 )బిక్కనూరు:** మానసిక వేదనకు గురై ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం బిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై దత్తాద్రి చెప్పిన కథనం ప్రకారం.. బస్వాపూర్ గ్రామానికి చెందిన కందూరి మల్లయ్య (55) కుటుంబ సమస్యల వల్ల మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం సేవించి వచ్చి భార్య పిల్లలతో గొడవ పడుతూ ఉండేవాడని అలాగే బుధవారం రాత్రి కూడా మద్యం సేవించి వచ్చి కుటుంబ కలాలతో మానసిక వేదన గురై గురువారం ఉదయం ఇంటి వెనకాల స్లాబుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని బిక్కనూర్ ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డుకు ఉపాధ్యాయుడి ఎంపిక



**ఎల్లారెడ్డి జూలై-10(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిమాసానిపేట్ తెలుగు కవి రచయిత ఉపాధ్యాయుడు మురళి గాయత్రి దంపతులు మహాత్మా గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అవార్డు పురస్కారంకు ఎంపికైనట్లు ఆయన అన్నారు. ఆ అవార్డు ఈ నెల 13వ తేదీన హైదరాబాదులోని నాంపల్లిలో వారు అందుకోనున్నారు. గాంధీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకుగాను ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి ఎంఈఓ రాజులు, ఉపాధ్యాయులు వెంకటరమణ, సుభాష్, సాయిలు, శివలింగం, ఆనంద్, రాధికలు అభినందించారు.



## బంజారా భవన్ లో భోగ్ బండార్

**ఎల్లారెడ్డి జూలై10(ప్రజాజ్యోతి)** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఎల్లారెడ్డి మండలంలోని బంజారా కమ్యూనిటీ హాల్ లో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో భోగ్ బండార్ ను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్,జగదాంబ యాడి,రామారావు మహారాజ్ లకు పూజలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సేవలాల్ మహరాజ్ మార్గం, జీవితం బంజారాలకు మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల బంజారా సేవాసంఘం మండల అధ్యక్షులు కోలా రాములు,దేవసోత్ రమేష్,ఉపాధ్యక్షులు ధనవాత్ పూల్ సింగ్,ఆంగోత్ శంకర్,మెగావత్ బాబు,రమావత్ వసురం,ప్రధాన కార్యదర్శి,సభావాట్ సర్దార్ నాయక్,ధనావత్ విఠల్,పలు తండాల నాయకులు పాల్గొన్నారు.



## కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ అందజేత

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 10** బీబీపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సాధన సమితి విజ్ఞప్తి మేరకు...తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డిలి గారు ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ ను నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సాధన సమితి సభ్యులు ఆధ్వర్యంలో మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ రెడ్డి, మట్ట శ్రీనివాస్ అశోక్ గౌడ్ చేతుల మీదుగా కళాశాలలో అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాల తమ సహాయ సహకారాలు ఉంటాయని తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారని వారు తెలియజేశారు. కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్ డా. తంగళ్ళపల్లి సంతోష్ గౌడ్, అశోక్ గౌడ్, దేవునిపల్లి దేవరాజ్ మరియు కళాశాలలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా గురుపూజ మహోత్సవం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 10.** బాన్సువాడ పట్టణంలోని గురు పౌర్ణమి సందర్భంగా జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో శారదా సమితి ఆధ్వర్యంలో మంగళగిరి నరసింహమూర్తి గురుస్వామిజి జ్ఞాన సరస్వతి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కాశి సంతోష్ శర్మ, విజయ్ పంతులు,శంకర్ పంతులు అర్చకత్వంలో ఆలయ ధర్మ కర్త పరిగె శంభు రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గురువులు సమాజ మార్పుకు ప్రధాన భూమిక పోషిస్తున్నారని వారి సేవలు మరువ లేనివని ఈ కోవలోనే చేర్యాల స్వామిజి వారి సేవలు జ్ఞాన సరస్వతి దీక్ష ఆధ్యాత్మిక మార్గ దర్శనం మరువ లేనిదని కొనియాడారు.గురు స్వామీజీకి మాలాధారణ శిష్యులు పాదపూజ,పుష్పాలంకరణ, నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు,ఆలయ ధర్మకర్త ప్రేమల శంభు రెడ్డి,శారదా సేవ సమితి సభ్యులు డాక్టర్ తుకారం, కిషన్ గౌడ్,చిన్న శ్రీనివాస్ గౌడ్, బసంత్ స్వామి,పెద్ద శ్రీనివాస్ గౌడ్, అర్సపల్లి వెంకట్రాంరెడ్డి,అరుణ్ రెడ్డి,భీమశంకర్,మరియు రుద్రంగి మురళీధర్ దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణగా నిలిచారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశం

**బిబిపేట మండల్ ప్రజా జ్యోతి జూలై 10** బిబిపేట్ మండలంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం రోజున గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు పారిశుధ్యం సీజనల్ వ్యాధులు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ లు వన మహోత్సవం ఉపాధి హామీ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మండల పంచాయతీ అధికారి అబ్బ గౌడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ అధికారి సుభాష్ హౌసింగ్ ఏఈ లహరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష మరియు బిబిపేట్ మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# దేశంలో దేవుని పేరు మీద మత రాజకీయాలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్..




**కామారెడ్డి ప్రతినిధి జులై 10. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు గురువారం నాలుగు రోజులపాటు నిర్వహించారు. మొదటి రోజు క్లాసులను బోధించడానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు క్లాస్ ప్రారంభిస్తూ ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ పుట్టకముందే ఈ దేశంలో దేవుళ్ళు ఉన్నారని దేవుళ్ళ పేరుతోటి మతం పేరుతోటి కులాల పేరుతోటి దేశంలో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ అనైక్యతకు సృష్టిస్తున్నారని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన 55 సంస్థలను ప్రవేట్ పరం చేశాడని దేశ సంపదను అదాని అంబానీలకు దోచిపెడుతున్నాడని అన్నారు. పెట్టుబడిదారుల కోసం ధనవంతుల కోసం దేశ ప్రజలకు సంబంధించిన రైల్వే తో పాటు ఇతర సంస్థలను ప్రైవేటు పరం చేసిన అసలు దేశద్రోహి ఈ బిజెపి ప్రభుత్వమని విమర్శించారు. దీనిని ప్రశ్నించకుండా ప్రజలు చైతన్యవంతం కాకుండా మతం పేరుతో దేవుళ్ల పేరుతో కులాల పేరుతో అనైక్యతను సృష్టించి ఆ మత్తులో ఈ దేశ ప్రజలు మునిగేలా చేస్తున్నాడని వివరించారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఈ భారతదేశం అన్ని కులాలు మతాలు ఉన్న అన్నదమ్ములు ,అక్కచెల్లెళ్ళుగా కలిసి ఉండే చైతన్యవంతమైన దేశమని అన్నారు. బిజెపి నక్కజిత్తుల వేషాలు ఇక్కడ పనిచేయవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, మోతిరాం నాయక్ కొత్త నరసింహులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ కుమార్ జిల్లాలోని పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం



**దోమకొండ జూలై 10. (ప్రజా జ్యోతి)** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమకొండలో గురువారం సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులలో శిబిరాలు ఏర్పాటు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిటీసి కౌన్సిలర్ మేక నాగరాజు, ఎస్ టి ఎస్ శ్యామ్ కుమార్, సూపర్వైజర్ ప్రేమలత, ఎంఎల్ హెచ్ పి జ్యోతి, వై ఆర్ జీ కేర్ డీఆర్పీ సుధాకర్, ఎం ఐ సి టి సి కౌన్సిలర్ అనిల్, ఎంపీహెచ్ఏలు సంజీవి, సునీత, సుధారాణి, డాటా ఎంట్రీ ఆపరేటర్ నవీన్, ఎల్ టీ జ్యోతి, లింకు వర్కర్ బాలకిషన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో బాలకృష్ణ బాధ్యతల స్వీకరణ



**రాజంపేట జూలై 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) బాలకృష్ణ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ధర్పల్లి మండలంలో ఎంపీడీవోగా పనిచేసిన ఆయన బదిలీపై రాజంపేటకు వచ్చారు. ఇంతకు ముందు రాజంపేట ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన బాలకిషన్ ఇటీవల బదిలీపై నిజామాబాద్‌కు వెళ్ళారు. కొత్తగా వచ్చిన ఎంపీడీవో బాలకృష్ణకు ఎంపీ ఓ రఘురాం, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఇతర సిబ్బంది హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది సమన్వయంతో మండలాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తానని, ప్రజలకు అవసరమైన సేవలందిస్తానని పేర్కొన్నారు.

## బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 10.** బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో బిజెపి పార్టీ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల్లో కాషాయపు జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు, 420 వాగ్దానాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచే బాధ్యత భాజపా కార్యకర్తలదేన్నారు. ఈ సందర్భంగా తాడుకుల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిలు, బీరుగొండ, రాములు, రమేష్ తదితరులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా పురోహితులు రఘు, వేద ప్రకాష్, పుష్ప తదితరులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఎండల లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోశెట్టి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ దొరబాబు. జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్ వర్ని మండల అధ్యక్షులు రమేష్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి చందూర్ మండల అధ్యక్షుడు విట్టల్ శ్రీకాంత్ పోతంగల్ మండల అధ్యక్షులు హనుమాన్లు బిజెపి సీనియర్ నాయకులు చిదుర సాయిలు శ్రీనివాస్ రెడ్డి ప్రసాద్ మోహన్ రెడ్డి చిరంజీవి ఉమేష్ రాజు శంకర్ గంగారాం మక్కన్న సున్నం సాయిలు సాయిలు యోగి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో అపరిమిత సీట్లు



**ఎల్లారెడ్డి జూలై-10 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ఎల్లారెడ్డిలో 5 వ తరగతి నుండి 8వ తరగతి వరకు ముస్లిం మైనార్టీ విద్యార్థులకు అపరిమిత సంఖ్యలో సీట్లు ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ తెలిపారు. గతంలో కేవలం తరగతికి పదిమంది నాన్ మైనారిటీ, 30 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు మాత్రమే అనుమతి ఉండేదన్నారు. ప్రభుత్వం 30 విద్యార్థుల పరిమితిని ఎత్తివేసి ముస్లిం విద్యార్థులకు సువర్ణ అవకాశం కల్పించిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎల్లారెడ్డి లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఎల్లారెడ్డి లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 9 ,10 తరగతుల్లోనూ పరిమిత సంఖ్యలో ముస్లిం మైనార్టీ విద్యార్థులకు సీట్లు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ మొహమ్మద్ రఫత్ కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**ప్రజా జ్యోతి జూలై (10)-భిక్కనూర్** భిక్కనూరు మండలం ర్యాగట్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను గురువారం హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ సుభాష్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు. లబ్ధిదారు లుతక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఏ ఈ .లహరి, గ్రామపంచాయతీ ఈవో సౌజన్య, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉత్సవాలకు రండి



**ప్రజా జ్యోతి జూలై (10)-బిక్కనూర్** బిక్కనూరు మండలంలోని బాగిర్తి పల్లి గ్రామంలో ఈనెల 13న ఆదివారం ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహించే విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు హాజరుకావాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్య గారి నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ సంతోష్ కుమార్, రాజం, అశోక్, మధు, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



**ప్రజా జ్యోతి జూలై(10 )-భిక్కనూర్** భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచేపల్లి అశోక్, రవి యొక్క తండ్రి భూమయ్య అనారోగ్యంతో మరణించడంతో పార్టీ సీనియర్ కార్యకర్త అయినటువంటి మన్నె బాలకృష్ణ యొక్క తల్లి మన్నె ప్రమీల, మరియు పెద్దోళ్ల వెంకట్ తల్లి దుబ్బవ్వ అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి తన వంతుగా ఆర్థిక సాయం అందజేసి, కాచాపూర్ గ్రామం చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త మోతేసంతోష్ రెడ్డి, అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విరాళాల ఆహ్వానం



**రాజంపేట జూలై 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన ముఖద్వారం మరియు ప్రహరీ (కాంపౌండ్) గోడ పునరుద్ధరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. కొంతకాలంగా పాతబడిన గోడలు కూలిపోవడంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించినట్లు సభ్యులు తెలిపారు. అనేక భక్తులు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుండగా, మరింత విరాళ సహాయం అవసరమని, స్వామివారి కృపకు పాత్రులయ్యే ఈ పవిత్ర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని శ్రీ వెంకటేశ్వర సేవా సమితి విజ్ఞప్తి చేసింది. సభ్యులు మాట్లాడుతూ, భక్తులు తమకు తోచిన విధంగా సహకారం అందించడానికి ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు సౌకర్యాల ద్వారా విరాళాలు అందించవచ్చని వివరించారు. భక్తుల సహకారంతో నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. వివరాలకు మరియు విరాళాల పంపిణీకి: ?? ఫోన్ పే / గూగుల్ పే ?? జుక్కంటి శ్రీనివాస్ రెడ్డి -8607226877. ?? కుంభాజీ నరేష్ చారి -955143589. శ్రీ వెంకటేశ్వర సేవ సమితి రాజంపేట.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**రాజంపేట జూలై 10 (ప్రజా జ్యోతి)**రాజంపేట మండలంలోని ప్రసిద్ధ బస్వేశ్వర గుడిలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని బస్వేశ్వరుడి విగ్రహాన్ని రంగురంగుల పూలమాలలతో, ప్రత్యేక అలంకరణతో కనుల పండువుగా తీర్చిదిద్దారు. పూల పరిమళాలు గుడి ప్రాంగణం అంతా వెదజల్లి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ఉదయం నుంచే గుడి పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించగా భక్తులు బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకున్నారు. తమ మొక్కులు చెల్లించుకుని కృతార్థులైనట్లు తెలిపారు. వేడుకల పర్యవేక్షణకు గుడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నిమగ్నమయ్యారు. ఈ వేడుకల్లో అత్యంత విశేషమైన భాగం అన్నదాన కార్యక్రమం. అర్గోండ గ్రామానికి చెందిన గ్రామస్తులు స్వచ్ఛందంగా అన్నదానాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులకు, పేదలకు ఉచిత భోజనాలు అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన ఏర్పాట్లు చక్కగా చేశారు. అర్గోండ గ్రామస్తుల క్రియాశీల భాగస్వామ్యం అందరి ప్రశంసలు పొందింది. భక్తుల విశేషం మాట్లాడుతూ, గురు పౌర్ణమి సందర్భంగా బస్వేశ్వరుడిని దర్శించుకోవడం, పూజల్లో పాలుపంచుకోవడం తమకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## 38వ సారి రక్తదానం చేసిన రవి



**కామారెడ్డి టౌన్ జూలై 10. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాల్సి ఉండడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్క బత్తిని రవికుమార్ వెంటనే స్పందించి 38 వ సారి రక్తదానం చేసే ప్రాణదాతగా నిలవడం జరిగిందని అన్నారు.ఎప్పుడు ఎక్కడ ఎవరికి రక్తం అవసరం ఉన్న స్పందిస్తూ రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన రవిని అభినందించడం జరిగింది. కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కలెక్టర్ బాలసదన్ సందర్శన



**కామారెడ్డి ప్రతినిధి జూలై 10. (ప్రజాజ్యోతి)** బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల బాల సదన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదనంలో ఉన్న వసతులు మరియు సౌకర్యాల గురించి ఆరా తీశారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాలు తెలుసుకున్నారు. వారికి దుప్పట్లను అందించారు. అందరూ మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి వర్షాకాలం దృష్ట్యా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, దాతలు ఎవరైనా వారి పుట్టినరోజులకు, పండగలకు లేదా ముఖ్యమైన రోజులలో బాలసదనంకు వచ్చి పిల్లలతో సమయం గడపి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. కొత్త భవనం యొక్క కన్స్ట్రక్షన్ గురించి కాంట్రాక్టర్ తో మరియు పిఆర్ డిపార్ట్మెంట్ వారితో ఆరా తీశారు. త్వరగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంప్లీట్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సుపరిండెంట్ సంగమేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిఫాం అందజేత



**ప్రజా జ్యోతి బీర్కూర్ జులై 10** బీర్కూర్ మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను గురువారం రోజున అడిషనల్ కలెక్టర్ శ్రీ చందర్ ప్రయటించడం జరిగింది. ఆయన పాఠశాలలో గల మధ్యాహ్నం భోజనం, పాఠశాలను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ఆయన రెండు జత యూనిఫామ్ ను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, ఎంఆర్ఓ,ఏపీఎం, ఏ పి ఓ, మరియు టీచర్లు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ



**ప్రజా జ్యోతి బీర్కూర్ జులై 10.** ఈరోజు కామారెడ్డి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ వేణు శర్మ బీర్కుర్ మండల విద్యాధికారి వెంకన్న తో కలిసి ప్రాథమికోన్నత పాఠశాల కిష్టాపూర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. తదుపరి ఆరవ తరగతి తెలుగు రెండవ తరగతి గణితం తరగతి బోధన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాల లైబ్రరీ పీరియడ్ నిర్వహణ, బోధనోపకరణాలు ఉపయోగిస్తున్నారా లేదా , నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగిందా లేదా, బేస్ లైన్ టెస్ట్ ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందా లేదా, పాఠ్య పుస్తకం వర్క్ బుక్ టీచర్ మాడ్యూల్ అలైన్మెంట్ ఉందా లేదా వంటి అంశాలను గమనించడం జరిగింది.

## అంగన్వా పాఠశాలకు నల్ల కలెక్షన్ ఏర్పాటు



**ఎల్లారెడ్డి జూలై -10( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని ఏడవ వార్డులో అంగన్వాడీ పాఠశాలకు నీటి కలెక్షన్ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వార్డులోని అంగన్వాడి పాఠశాలకు గత కొన్ని నెలలుగా నీటి కనెక్షన్ లేకపోవడంతో అంగన్వాడీకి వెళ్లే చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. దీంతో సమస్యను పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో వారు ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు సమస్యను వివరించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహేష్ దృష్టికి తీసుకెళ్లగా అంగన్వాడి పాఠశాలకు నీటి కనెక్షన్ కోసం మున్సిపల్ సిబ్బందితో నల్ల కలెక్షన్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఏడవ వార్డు కాంగ్రెస్ నాయకులు కుక్కల ప్రశాంత్, బెస్త సతీష్, హీరాలాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా నాగేశ్వర్ బాధ్యతలు స్వీకరణ



**రామారెడ్డి జూలై 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలో కొత్తగా వచ్చినటువంటి కే.నాగేశ్వర్ ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. మెదక్ జిల్లా శివంపేట్ మండలం నుండి బదిలీపై రామారెడ్డి మండలానికి రావడం జరిగింది అని ప్రస్తుతం ఇప్పటివరకు ఉన్న ఇన్చార్జ్ ఎంపీడీవో తిరుపతి రెడ్డి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

**కామారెడ్డి టౌన్ జూలై 10. (ప్రజాజ్యోతి)** బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ, రాష్ట్ర కన్వీనర్ డా, విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు కామరెడ్డి జిల్లా ఏవో కి వినతి పత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలని జేఏసీ ద్వారా కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు(ముదిరాజ్ ) జిల్ల బీసీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26,000 పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి, దానిలో 22 లక్షల పైన బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులు పాఠశాలలో చదువుచున్నారు, వారికి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని , కామారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ఆద్వర్యంలో , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు (ముదిరాజ్) బీసీ సంఘం జిల్లాఅధ్యక్షులు . లక్ష్మణ్ ,బోలేశ్వర్,రాజు, గంగరాజు , రాజశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

**కామారెడ్డి టౌన్, జులై 10 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ కాలనీలో ఎస్ ఎస్ వై ఆశ్రమంలో గురు పూర్ణిమ వేద వ్యాసుడు జన్మదిన సందర్భంగా యోగా నిపుణులు. పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గురూజీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యోగా రాంరెడ్డి ,మాట్లాడుతూ యోగ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని. యోగాను అన్ని దేశాల్లో అందరూ ఆచరిస్తున్నారని. యోగా చేయడంవల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని. ప్రతి ఒక్కరికి యోగా చేయడం వల్ల ప్రయోజనాలు ఎలా ఉంటాయో అనేది అవగాహన కల్పిస్తామని . అశోక్ నగర్ కాలనీ మహిళలు చాలా చక్కగా యోగాసనాలు పాటిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా గురు గర్వల్లిఅంజయ్య గుప్తా, రఘుకుమార్ యజ్ఞ ప్రబారి, జిల్లా కార్యదర్శి సిద్ధ గౌడ్, నరేందర్,. మహిళా గురువులు కరుణ శ్రీ,,హరిత , హిమబిందు, లతా, మా లక్ష్మి, కాలనీ మహిళలు. పెద్ద ఎత్తున గురుపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఇంటెలిజెన్స్ ఎస్పీకి సన్మానం



**ఎల్లారెడ్డి జూలై -10(ప్రజా జ్యోతి)** ఇంటెలిజెన్స్ ఎస్పీ రంజన్ రతన్ కుమార్ కు , బుధవారం రాత్రి ఎల్లారెడ్డి పట్టణంలో పలువురు నాయకులు సన్మానం చేశారు. పట్టణానికి చెందిన రంజన్ ఎస్ఐ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు వెళ్లి వివిధ జిల్లాలో పని చేశారు. మొన్నటి వరకు గద్వాల ఎస్పీగా పని చేసి, అక్కడి నుంచి హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఎల్లారెడ్డికి వచ్చిన సందర్భంగా స్థానిక మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ నివాస గృహంలో తేనీటి విందుకు హాజరయ్యారు. అక్కడ శ్రీనివాస్ దంపతులు రంజన్ దంపతులకు శాలువాతో సత్కరించారు, అలాగే నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీలు మనోహర్ రెడ్డి, షేక్ గయాజుద్దీన్ లు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగ్ ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి ప్రజల ఆత్మీయత మరువలేనీదని అన్నారు.